తెలంగాణ గొంతుక బీఆర్ఎస్

- పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు
- జిల్లా కేంద్రంలోఆ విర్భావ దినోత్సవవేడు కలు
- పాల్గొన్నఆ ర్ఎస్ప్రవీ ణ్‌కుమార్, మర్రి జనార్దన్‌రెడ్డి

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, ఎంపీ అభ్యర్థిఆ ర్ఎస్ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మర్రి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 27 : తెలంగాణ ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ మాత్రమేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డితో కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం సమీపంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గువ్వల మాట్లాడుతూ 23ఏండ్ల పార్టీ ప్రస్థానంలో ఎన్నికలలోతో సంబంధం లేకుండా ప్రజా పక్షాన నిలబడింది బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా కేసీఆర్ పార్టీని స్థాపించి కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పదేండ్లలో ఊహించని రీతిలో అభివృద్ధి చేశారన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. వ్యవసాయ రంగంలో 2కోట్ల 50లక్షల మంది ఉపాధి పొందారని, ఐటీ రంగాల్లో 6లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని, 24 గంటల కరెంటు వల్ల పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అన్నివిధాలా వెనుకబాటుకు గురైన తెలంగాణ ప్రజల జీవితాలను కేసీఆర్ పార్టీ స్థాపించి మార్చివేశారన్నారు. అన్నిరంగాల్లో ఊహించని అభివృద్ధి చేసి దేశానికే రోల్‌మాడల్‌గా తెలంగాణను పదేండ్ల పాలనలో తీర్చిదిద్దారని కొనియాడారు. కొత్త జిల్లాల ఏర్పాటు, రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు స్థాపించి 2లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ మంచి నీళ్లు, రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు వంటి అనేక సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలకు కేసీఆర్ సర్కారు అండగా నిలిచిందన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న కేసీఆర్‌ను నిలువరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు, కుతంత్రాలను చేస్తున్నాయని, వాటిని ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తిప్పికొట్టాలని కోరారు. బీఆర్ఎస్‌ను ఆదరించి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు.

ప్రజలు కాంగ్రెస్‌ను విశ్వసించరు

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన మాచినేనిపల్లి కాంగ్రెస్ నేతలు

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిస మక్షంలోబీఆ ర్ఎస్‌లో చేరిన నాయకులు

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజలు, రైతులు నేడు ప్రశ్నిస్తున్నారు. శనివారం కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లికి చెందిన హస్తం నాయకులు ఆ పార్టీ ఇచ్చిన దొంగ హామీలపై విసుగు చెంది మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో గులాబీతీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ కొన్ని నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ముసుగు తొలగిపోయిందన్నారు. అందుకే అధికార పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అందుకే పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్రస్థాయికిఎం పికైనవిద్యా ర్థులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 27 : ఈనెల 28వ తేదీన సూర్యాపేట జిల్లాలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్ పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారని కోచ్ మల్లేశ్ తెలిపారు. అండర్-14 విభాగంలో హర్షవర్ధన్ 600 మీటర్లు, 2వేల మీటర్ల విభాగంలో అండర్-18కు గణేశ్ ఎంపికయ్యారని పేర్కొన్నారు.

VIVEKANANDA DEGREE COLLEGE
H.No.13-127, Registration Office Building, Bhagyanagar Colony,Shadnagar-509216.
E-mail: vivekananda.dc@gmail.com,CellNo: 9177993496, 7901333388
WANTED
Applications are invited from the following posts;
Principal: P.G. Ph D with minimum 55% of marks and 10 years of teaching Experience.
Lecturers : Commerce, Zoology, Botany, Physics, Chemistry, English, Telugu, Maths, Nutrition, and Computer Science.
Qualifications: PG in concerned subject with min. of 55% of marks.
Candidates may send their Bio Data within one week to the above address or mail with Xerox copies of certificates. They will be called for an interview.
-CORRESPONDENT

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All
PLOT FOR SALE
★121 గజాలు ప్లాటు 3 లక్షలు, EMI రూ. 10,000/- ప్రతి నెల ఒకరికి ప్లాటు, ఎల్క్ట్రిక్ స్కూటర్, గోవా టూర్ ఉచితంగా పొందండి. ఫోన్: 9128245456.
NT-97222
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

ఉప్పొంగిన ఉత్సాహం

ఉద్యమ నేత కేసీఆర్ కార్నర్ మీటింగ్‌కు అడుగడుగునా జనం బ్రహ్మరథం పట్టారు. శనివారం సాయంత్రం మహబూబ్‌నగర్ నుంచి వస్తున్న ఆయనకు బిజినేపల్లి నుంచే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. దారి మీదుగా పూలు చల్లుతూ జై కేసీఆర్, జై తెలంగాణ అంటూ నినాదాలతో హోరెత్తించారు. బస్సులో నుంచి కేసీఆర్ ప్రజలకు అభివాదం చేశారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యలవాడ నుంచి ప్రారంభమైన రోడ్‌షోతో ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. రోడ్‌షో బందోబస్తులో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు కల్వకుర్తి మీదుగా రాత్రి 10:10గంటలకు వెళ్తుండగా, భారీగా జనం కనిపించడంతో కేసీఆర్ విజయసంకేతం చూపిస్తూ వెళ్లిపోయారు.

– నాగర్‌కర్నూల్ టౌన్/బిజినేపల్లి, కల్వకుర్తి, ఏప్రిల్ 27

జిల్లా కేంద్రంలో కేసీఆర్ ర్యాలీలో పాల్గొన్న జనం

నాగర్‌కర్నూల్‌లో కేసీఆర్‌ను చూసి చిన్నారుల కేరింతలు

ర్యాలీలో డ్యాన్స్ చేస్తున్న యువకులు

కేసీఆర్ కాన్వాయ్‌ని ఫొటో తీస్తున్న మహిళలు

కార్నర్ మీటింగ్‌లో విజయ సంకేతం చూపిస్తున్న యువకుడు

డోలు వాయిస్తున్న కళాకారులు



జానపద కళాకారుల నృత్యం

చారకొండ:కేసీ ఆర్‌స భకుత రలివెళ్తున్న గులాబీ శ్రేణులు

తాడూరు : అల్లాపూర్‌ను ంచిత రలివెళ్తున్న నాయకులు

కందనూలు గులాబీమయం

కొల్లాపూర్ నుంచి తరలివెళ్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి,బీఆ ర్ఎస్‌నా యకులు

కల్వకుర్తి నుంచి తరలివెళ్తున్న నాయకులు

చారకొండ, ఏప్రిల్ 27: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సభకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో చారకొండ, తిమ్మాయిపల్లి, తుర్కలపల్లి, సారం బండతండా, అగ్రహారంతండా తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాంలాల్‌నాయక్, సరిరాంనాయక్, కరుణాకర్, జూమ్లా, పర్వతాలు, చంద్రునాయక్ తదితరులు వెళ్లారు.

తిమ్మాజిపేట నుంచి..

తిమ్మాజిపేట, ఏప్రిల్ 27 : నాగర్‌కర్నూల్‌లో శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు తిమ్మాజిపేట మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. తరలివెళ్లిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, పార్టీ అధినేత కేసీఆర్ బస్సులో వెళ్తుండగా చేగుంట గేట్ వద్ద ఓ కార్యకర్త నినాదాలు చేస్తుండగా, కేసీఆర్ అతడికి అభివాదం చేస్తూ వెళ్లిపోయారు.

తాడూరు నుంచి..

తాడూరు, ఏప్రిల్ 27 : మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో శనివారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సమ్మద్‌పాషా, మాజీ సర్పంచ్ రమణ, నాయకులు తిరుపతిరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, మశన్న, పర్వతాలు, అనీల్‌రెడ్డి ఉన్నారు.

కల్వకుర్తి నుంచి..

కల్వకుర్తి, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌కు కల్వకుర్తి నుంచి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ప్రతి గ్రామం నుంచి కేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు సొంతగా వాహనాలు ఏర్పాటు చేసుకొని నాగర్‌కర్నూల్‌కు తరలివెళ్లారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వాహనాల ర్యాలీగా ముందుకు సాగారు. కల్వకుర్తి నుంచి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో రోడ్‌షోకు తరలిన వారిలో వార్డు కౌన్సిలర్ సైదులు గౌడ్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేరెటి శేఖర్, శేఖర్‌గౌడ్, ఆనంద్, శ్రీధర్, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ నుంచి..

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 27 : నాగర్‌కర్నూల్‌లో జరుగనున్న కేసీఆర్ పోరుబాటకు కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు శనివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. కేసీఆర్ రాకతో నాగర్‌కర్నూల్ జిల్లా గులాబీమయమైంది. పోరుబాటకు తరలిన వారిలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

వంగూరు నుంచి..

వంగూరు, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ దళపతి కేసీఆర్ రోడ్‌షోకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్‌రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్, నాయకులు పుల్లయ్యయాదవ్, అంజి, రాజు, జంగయ్య, సైదులు, రేణయ్య, అంజితో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బల్మూరు నుంచి..

బల్మూరు, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రోడ్‌షోకు మండలంలోని అన్ని గ్రామల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరిలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు బండపల్లి వెంకటయ్య, నాగయ్య, శ్రీరాంనాయక్, యూసుఫ్, శివశంకర్, పండుగ జగదీశ్వర్‌రెడ్డి, సురేందర్‌రావు, రాజు, ఆశోక్‌రావు, గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

వెల్దండ నుంచి..

వెల్దండ, ఏప్రిల్ 27 : నాగర్‌కర్నూల్‌లో జరిగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షోకు వెల్దండ మండలం నుంచి గులాబీ సైన్యం భారీగా తరలివెళ్లారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాలనుంచి గులాబీ శ్రేణులు వెల్దండ మండల కేంద్రానికి చేరుకొని అక్కడి నుంచి వాహనాల్లో నాగర్‌కర్నూల్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలను మోసిగించిందని, ఆ పార్టీని నమ్మె పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్పీ అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, నాయకులు తిర్మల్‌రావు, హన్మంత్‌నాయక్, సాయిలు, ప్రసాద్, నిరంజన్, నర్సింహ, శ్రీను తదితరులు ఉన్నారు.

వెల్దండ నుంచి తరలివెళ్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

వంగూరు : పోల్కంపల్లి నుంచి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మేడేను విజయవంతం చేయాలి

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 27: కార్మికుల పండుగ మేడేను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు కోరారు. శనివారం పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకునే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు.

కోడేరు, ఏప్రిల్ 27 : అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జిల్లాలోని వ్యవసాయకార్మికులు, వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఘనంగా నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పీ. నరసింహ పిలుపునిచ్చారు. కోడేరు సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం మేడే సన్నాహక సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బిజినేపల్లి, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న దస్తగిరి అనే కార్మికుడు మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం రైతు సమితి మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి పరామర్శించి సానుభూతి తెలిపారు. అనతరం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కృపయ్య, మురళి, రాములు, పరశురాములు, ఆనంద్, రిజ్వాన్ తదితరులు ఉన్నారు.

సివిల్ ర్యాంకర్ యశ్వంత్‌కు సన్మానం

యశ్వంత్‌నుఅభి నందిస్తున్న రంగారెడ్డి జిల్లాగి రిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సుశీల రాజ్‌కుమార్

వెల్దండ, ఏప్రిల్ 27 : మండలంలోని పోచమ్మగడ్డతండాకు చెందిన సివిల్‌ర్యాంకర్ యశ్వంత్‌నాయక్‌ను గిరిజన సంఘం నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. దుబ్బతండా వద్ద ఉన్న మిట్టు భూక్యా ఆలయంలో శనివారం యశ్వంత్‌కు ఆత్మీయ అభినందనసభ ఏర్పాటు చేశారు. యశ్వంత్ కుటుంబ సభ్యులు, బంధువులు, గిరిజన నాయకలు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది ఆయనను పూలమాల శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీవో సునీత, రాష్ట్ర నాయకురాలు సుశీల, రంగారెడ్డి, జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్, కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్ పరిశీలన

తిమ్మాజిపేట, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలోని టీఎస్ బీసీఎల్ స్టాక్ పాయింట్‌ను శనివారం ఎన్నికల పరిశీలకుడు సౌరబ్, నాగర్‌కర్నూల్ ఈఎస్ గాయత్రి పరిశీలించారు. ఎన్నికల నింబంధనలు అమల్లో ఉన్న దృష్ట్యా స్టాక్ పాయింట్ నుంచి మద్యం దుకాణాలకు ఎలా అందిస్తున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ పాయింట్ పరిధిలోని దుకాణాలకు ఎంత మద్యం అందించారో వివరాలను సేకరించారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 27 : చెరువులు, కుంటలపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులను ఆదుకోవాలని సింగోటం మత్స్య సహకార సొసైటీ అధ్యక్షుడు మల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మత్స్యకారులు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ శివారులోని కృష్ణానది పూర్తిగా అడుగంటిందని, చెరువులు, కుంటల్లోనూ నీళ్లు లేక ఎండిపోయాయన్నారు. దీంతో చేపల వేటకు ఈ ఏడాది గడ్డుకాలం ఏర్పడిందన్నారు. వారంతా ఉపాధికి దూరమై పస్తులు ఉంటున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి మత్స్యకారుల ఆకలి కష్టాలను తీర్చాలన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే మత్స్యకారులు తగిన విధంగా బుద్ధిచెబుతారన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఏపీవో

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 27 : మండలంలోని పెద్దకార్పాములలో శనివారం ఏపీవో మంజుల ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో కూలీలు పనులను ఉదయం వేళల్లో చేయాలని సూచించారు. ఎండల తీవ్రత వల్ల కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

శనేశ్వరస్వామికి తైలాభిషేకం

బిజినేపల్లి, ఏప్రిల్ 27 : మండలంలోని నందివడ్డెమాన్‌లో శ్రీ క్రోదినామ సంవత్సరం చైత్రమాసం శనివారం సంకట హర చతుర్థి సందర్భంగా శ్రీసార్ధాసప్త జ్యేష్ఠమాత సమేత శనేశ్వరస్వామికి భక్తిశ్రద్ధలతో తిలాతైలాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ బ్రహ్మసూత్రం గల పరమ శివుడికి శనివారం పూజలు చేయడం వల్ల కోరికల ఫలితం సత్వరంగా సిద్ధిస్తాయన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 27 : మండలంలోని ఎంగంపల్లి చెన్నకేశవస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు శనివారం ఉదయం అగ్ని ప్రతిష్ఠాపనోత్సవం, ఉక్తహోమం, శాంతిహోమం, ధాన్యాధివాసం, శయనాధివాసంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 10గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, ఏప్రిల్ 27 : మండల కేంద్రానికి చెందిన గంగపోగు రామకృష్ణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ,యువనాయకులు ఎర్ర శ్రీను ముదిరాజ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వెంకటయ్యగౌడ్ రూ.5 వేలు, ఎర్ర శ్రీను రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.